
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 25 జనవరి 2023
5
తిరుపతి



ఇద్దరు వైద్యులు కలెక్టర్‌కు సరెండర్

ప్రజాశక్తి -తొట్టంబేడు

తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రవీణ్ లను జిల్లా కలెక్టర్కు సరెండర్ చేసినట్లు సమాచారం అందింది. ఈ మేరకు మంగళవారం కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. 'ప్రజాశక్తి' దినపత్రికలో ఈనెల 21వ తేదీన 'మత్తులో వైద్యులు చిత్తు' అన్న శీర్షికతో ఇద్దరు వైద్యులు మందు కొడుతూ వార్త ప్రచురితమైన విషయం విదితమే. దీంతో విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ దీనిపై విచారణకు డిఎంహెచ్వో డాక్టర్ శ్రీహరిని ఆదేశించారు. తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్న డిఎంహెచ్వో డాక్టర్ శ్రీహరి వైద్యులను విచారించే సమయంలోనూ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు రమేష్ మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించారు. దీంతో నివేదికను ఉన్నతాధికారులకు అందించగా వారు ఇద్దరు వైద్యులను కలెక్టర్కు సరెండర్ చేసినట్లు సమాచారం. నేటి నుండి ఏర్పేడు వైద్యాధికారి తొట్టంబేడు ఇన్చార్జిగా కొనసాగుతారని సమాచారం.

'అధికార' షరతులకు భయపడేది లేదు

'యువగళం' వినిపిస్తాం..!

లోకేష్ పాదయాత్ర జరిగి తీరుతుంది

ఆటంకం కలిగించేలా పోలీసు నిబంధనలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న 'యువగళం' పాదయాత్రకు షరతులతో కూడిన అనుమతి ఇవ్వడం దారుణమని, ఎన్ని ఆటంకాలు సృష్టించినా పాదయాత్ర జరిగి తీరుతుందని టిడిపి నేతలు స్పష్టం చేస్తున్నారు. కుప్పంలో ఈనెల 27న ప్రారంభించనున్న 'యువగళం' పాదయాత్ర ఏర్పాట్లు అట్టహాసంగా, ఉత్సాహపూరితంగా జరుగుతున్నాయి. ముందురోజే కుప్పంకు లోకేష్ రానున్న నేపథ్యంలో శ్రేణులు కలసికట్టుగా కార్యక్రమం ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఆటంకంగా నిబంధనలు : టిడిపి

పాదయాత్రల్లో ప్రజలకు, వాహనదారులకు, ఎమర్జన్సీ సర్వీసెస్ రాకపోకలకు ఎలాంటి ఆటంకాలూ కలిగించద్దని ఎస్పి రిశాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అయితే పోలీసుల నిబంధన నోటీసును టిడిపి నేతలు తిరస్కరించారు. నిబంధనలతో పాదయాత్ర నడపడం కష్టమని, ఏదైనా కాని పాదయాత్రకు సిద్ధమని టిడిపి శ్రేణులు స్పష్టం చేశారు. పాదయాత్రలో ఏదైనా జరగరానిది జరిగితే పూర్తి బాధ్యత పాదయాత్ర నిర్వాహకులదేనని పోలీసులు నిబంధనలో విధించినట్లు టిడిపి శ్రేణులు వెల్లడించారు. పాదయాత్రలో రోడ్డు లైన్ దాటి పైకి రాకూడదని నిబంధన పెట్టారు. ఇలాంటి అనేక ఆంక్షలతో కూడిన 29 షరతులతో పోలీసులు పాదయాత్రకు అనుమతి ఇస్తూ తమకు అనుమతి ఉత్తర్వులు ఇవ్వడంతో టిడిపి శ్రేణులు తీసుకోకుండా నిరాకరించడం గమనార్హం.



తిరుపతి టిడిపి ఆధ్వర్యంలో..

నారా లోకేష్ షెడ్యూల్ ఇలా

ఈనెల 27న చిత్తూరు జిల్లా కుప్పం నుంచి 'యువగళం' ప్రారంభం కానుంది. పట్టణంలోని వరదరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లోకేష్ తన పాదయాత్రను ప్రారంభించనున్నారు. కుప్పం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు ఈ యాత్ర కొనసాగనుంది. ఈ పాదయాత్ర 400 రోజుల పాటు 4వేల కిలోమీటర్ల మేర కొనసాగుతుంది. 25వ తేదీ మధ్యాహ్నం 1.20 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేష్ బయల్దేరి వెళతారు. 1.45 గంటలకు ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుకుని తన తాత, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తారు. తెలంగాణా టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఘాట్ వరకూ బైక్‌ర్యాలీ ఉంటుంది. మధ్యాహ్నం 2.15 గంటలకు ఎన్టీఆర్ ఘాట్‌నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళతారు. అక్కడనుంచి విమానంలో బయల్దేరి మధ్యాహ్నం 3.30 గంటలకు కడపకు చేరుకుంటారు. సాయంత్రం 5.15కు కడప అమీన్‌పీర్ దర్గాను సందర్శిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు కడపలోని రోమన్ కేథలిక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. అనంతరం రోడ్డు మార్గంలో తిరుమల చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. 26వ తేదీ ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారు. తిరుమల నుంచి బయల్దేరి మధ్యాహ్నం 2.30 గంటలకు కుప్పం చేరుకుంటారు. 27వ తేదీ లోకేష్ పాదయాత్ర ప్రారంభం కానుంది.

'ఇదేమి ఖర్మ'లో సమస్యలు ఏకరువు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పట్టణంలోని 12 వ వార్డులో మంగళవారం టీడీపీ నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆ వార్డు ప్రజలు సమస్యలను ఏకరువు పెట్టారు. తిరుపతి పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష, వార్డ్ ఇంచార్జి మహేష్ చక్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను టీడీపీ నాయకుల ఎదుట చెప్పుకున్నారు. త్వరలోనే సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తుందని ఉషా చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రేణుకా దేవి, రైతు విభాగం తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ, ప్రసాద్ నాయుడు, డి.వి.నారాయణ, షేక్ ఖాదర్ భాషా, కాసరం రమేష్, డా.యం.ఉమేష్ రావు, నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం, ఊహ, వజ్రం తదితరులు పాల్గొన్నారు.





'ఫేస్‌యాప్' రద్దు చేయాలి

అంగన్‌వాడీల నిరసన

6న కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా



ప్రజాశక్తి - చంద్రగిరి, యంత్రాంగం

రెండు నెలల బకాయి వేతనాలు ఇవ్వాలని, అంగన్‌వాడీలకు ఫేస్‌యాప్ రద్దు చేయాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణీశ్రీ డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటి పిలుపు మేరకు అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం చంద్రగిరి ప్రాజెక్టు కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.వాణీశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందని విమర్శించారు. ఫేస్‌యాప్‌ను రద్దు చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, బకాయి ఉన్న రెండు నెలల వేతనాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద జరిగే కార్యక్రమానికి జిల్లాలోని వర్కర్లు, మినీ వర్కర్లు అందరూ భారీ స్థాయిలో కదిలి రావాలని పిలుపునిచ్చారు.

శ్రీకాళహస్తి రూరల్‌లో... మండలంలో పేదలకు పౌష్టికాహారం అందిస్తూ, శిశు మరణాలు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీలకు మూడు నెలలుగా వేతనాలు లేవని అంగన్‌వాడీలు వాపోయారు. ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. యూనియన్ సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్‌వాడీలు అంటే ఎందుకంత అలుసో తెలియడం లేదన్నారు. ప్రభుత్వం చెప్పిన మెనూ అమలు చేయడం లేదని, సరిపడే డబ్బులూ ఇవ్వడం లేదన్నారు. గర్భవతులకు సరాసరి రోజుకు భోజనం అందించాలంటే కనీసం 40-50 రూపాయలు అందుతుందని, ప్రభుత్వం నుంచి అందుతున్నది కేవలం పది రూపాయలేనని తెలిపారు. గోరంత జీతం ఇచ్చి కొండంత పని చేయించుకుంటున్నారన్నారు. ప్రాజెక్టు సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాండురంగయ్య, సౌజన్య, మణి పాల్గొన్నారు. సిఐటియు నాయకులు పెనగడం గురవయ్య పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేశు, మండల కార్యదర్శి ఎఎస్ పెరుమాళ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, వైఎస్ఆర్ చేయూత అమలు చేయాలని, మెస్‌ఛార్జీలు పెంచాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పంచవర్ణం, ధనకోటమ్మ, వరలక్ష్మి, వనిత, శాంతి, నాగభూషణం, వర పాల్గొన్నారు.

సత్యవేడు : డివిజన్ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరుణాచలం ధర్నాకు మద్దతు ప్రకటించారు. సీనియార్టీ ప్రకారం వేతనాలు పెంచాలని, సూపర్‌వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీలు నిర్మల, జయంతి, శాంతి, మంజుల, భువన పాల్గొన్నారు.



'ప్రత్యేక హోదా' సమర యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతి లోని ఎస్వీ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు విద్యార్థి, యువజన సంఘాల అద్వర్యం లో ప్రత్యేక హోదా సమర యాత్రను జయప్రదం చేయాలని గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివా రెడ్డి, జిల్లా కార్యదర్శి బండి చలపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, పీడిఎస్యూ ఆది శేషు, పీడిఎస్ఓ ఆశ మాట్లాడుతూ రాష్ట్రానికి హోదా ఇవ్వకుండా కేంద్రం లో మోడీ మోసం చేస్తుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం తనకు అధికారం వస్తానే కేంద్రం లో ఎవరు వున్నా మెడలు వంచి హోదా తెస్తానని చెప్పి ఇపుడు మోడీకి సలామ్ కొట్టడం సిగ్గు చేటు అని అన్నారు. బస్సు యాత్ర ముఖ్య ఉద్దేశం ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, అదే విధంగా విశాఖ ఉక్కు ప్రవేటికరణను ఆపాలని, విశాఖను రైల్వే జోన్ గా ప్రకటించాలని, అనంతపురంలో ఉన్నటువంటి సెంట్రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించి, వైద్య విద్య సంస్థలు ఏర్పాటు చేయాలని, రాజధాని నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హోదా సాధన కోసం ఈ నెల 20 న హిందూపురంలో ప్రారంభం అయ్యి 27న ఉదయం 10 తిరుపతి కి చేరుకోగా 11 గంటలకి ఎస్వీ యూనివర్సిటీ లో శ్రీనివాస ఆడిటోరియం లో పెద్ద ఎత్తున భారీ ఎత్తున విద్యార్థి, యువజన సంఘాల అద్వర్యం లో సభ ఏర్పాటు చేస్తున్నామని తెలియ చేసారు. అనంతరం 27మధ్యాహ్నం శ్రీకాళహస్తి కి యాత్ర చేరుకొని అంబేద్కర్ సర్కిల్ వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలియ చేసారు. ఈ సమావేశం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు శశి,జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, సురేష్, చిన్న, సుందర్, సురేష్,ప్రవీణ్, ఓం రాజ్,వంశీ, ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్, రవి, ప్రసన్న, ఏఐవైఎఫ్ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను ప్రభుత్వం రద్దు చేయాలి

ప్రజాశక్తి - తిరుమల

ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఏపీఎన్జీవో అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు జగన్ సర్కార్ ను హెచ్చరించారు. విఐపీ విరామ సమయంలో శ్రీవారిని దర్శించుకున్న అనంతరనమ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మికులకు సకాలంలో ప్రభుత్వం జీతాలివ్వాలని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుపడాలని శ్రీవారిని కోరుకున్నట్లు చెప్పారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నేరవేర్చి సీఎం జగన్ మాట నిలబెట్టుకోవాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన డిఏ బాకాయిలు వెంటనే చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేయాలని బండి శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. అలాగే తిరుమల శ్రీవారిని కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు దర్శించుకున్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి : మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - కెవిబిపురం

ఖాళీ పోస్టులను భర్తీచేసి నిరుద్యోగులకు ఉద్యోగావకాశం కల్పించాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి డిమాండ్‌చేశారు. కెవిబిపురంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పట్టభద్రులతో సమావేశమయ్యారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, నిరుద్యోగుల సమస్యలపై పీడిఎఫ్ తరపున శాసనమండలిలో వినిపిస్తానన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మండలంలో విస్తృతంగా పట్టభద్రులను కలిసి పీడిఎఫ్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు. యూనివర్సిటీ, డిగ్రీ కళాశాలల్లో రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయకుండా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించుకుంటూ తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి నేడు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఎంపిడిఓ, తహశీల్దార్, ఆర్డీవో, డిఇఓ, టిటిడి, వెలుగు, అంగన్‌వాడీ కార్యాలయాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను నియమించి ఆ పోస్టులను రెగ్యులర్ చేయకుండా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.



ఏపీ మెడికల్ సేల్స్ అండ్ రెప్రెజెంట్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్


ఏపీ మెడికల్ సేల్స్ అండ్ రెప్రజెంటివ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా వార్షిక సమావేశం యం.బి భవన్‌లోని జరిగింది. ఈ సమావేశంలో గత సంవత్సరకాలంలో జిల్లా లో చేసిన కార్యక్రమాలు గురించి సమీక్షించుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సి.వెంకట్రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల మీద చేస్తున్న దాడి ఆపాలని, కార్మిక చట్టాలను మార్పులు చేస్తె కార్మికులు అందరినీ ఏకం చేసి ఉద్యమం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు, ఈ సమావేశంలో నూతన నాయకత్వంను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యస్.రవీందర్ రెడ్డి, కార్యదర్శిగా జి. సత్యప్రభు, కోశాధికారిగా బి.కిరణ్, సంయుక్త కార్యదర్శులుగా రాజగోపాల్, సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులుగా రాజేష్, శ్రీనివాస్, 15 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి టి. రామక్రిష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యుడు యం. ఆనంద పాల్గొన్నారు.





ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నాయుడుపేట : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అర్బన్ సిఐ సిహెచ్ ప్రభాకర్‌రావు అన్నారు. ఆటోస్టాండ్ ప్రారంభానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా నడుపుకోవాలని, లైసెన్స్‌లు, బ్యాడ్జీలు కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి ఆటోలు నడిపితే ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. నేరాల నియంత్రణలో ఆటోడ్రైవర్లు కీలకపాత్ర పోషిస్తారని కొనియాడారు. అంతకుముందు సిఐ ప్రభాకర్‌రావుకు ఆటోడ్రైవర్ల యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యులు తంజావూరు మురళి సత్కరించారు. సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఆటో కార్మికులు స్టాండ్ ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామమన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని లైసెన్స్‌లు, బ్యాడ్జీలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు చాపల వెంకటేశ్వర్లు, బి.గోపాల్, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు దారా మల్లికార్జున్, మండల కార్యదర్శి పి.జనార్ధన్, టౌన్ ఆటో డ్రైవర్ల యూనియన్ గౌరవాధ్యక్షులు బాల చెంగయ్య, ఏసు, కిరణ్‌కుమార్, శేషు పాల్గొన్నారు.



బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

జాతియ 'బాలికా దినోత్సవం' ర్యాలీలు, అవగాహనా సమావేశాలు



ప్రజాశక్తి - కోట, యంత్రాంగం

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని అంగన్‌వాడీ సిడిపిఒ జ్యోతి పిలుపునిచ్చారు. కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆడపిల్లలు విద్య, బాల్య వివాహాలు, సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫ్లెక్సీలతో ర్యాలీ చేపట్టారు. సూపర్‌వైజర్లు కవిత, పద్మ, బుజ్జమ్మ, మహిళా పోలీసులు శశి, మంజుల పాల్గొన్నారు. చెందోడు పంచాయతీ పరిధిలోని ఎంపియుపి స్కూల్లో నిర్వహించారు. బాలికల కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా హింసకు బలవుతున్నారని అన్నారు. చట్టాలను నిజాయతీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కౌమది, రాజేశ్వరి, భారతి, రూప పాల్గొన్నారు.



బుచ్చినాయుడు కండ్రిగ...మండలంలో మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎస్ఐ మంజునాథరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదని, ఆడపిల్లలను ఆదరించాలని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. సమాజంలో కొంతమంది ఆడపిల్లని తెలియగానే భ్రూణహత్యల పేరుతో చిదిమేస్తున్నారన్నారు. ఆడపిల్లలకు అడుగడుగునా ఆంక్షలు విధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమారి, ఉపాధ్యాయులు రమేష్‌రెడ్డి, శ్రీనివాసులు, సురేష్‌బాబు, పిఇటి కిషోర్‌కుమార్, పోలీసు సిబ్బంది ప్రభాకర్, గురవయ్య, రమేష్, రంగ పాల్గొన్నారు.

కెవిబిపురం.. కోవనూరు ప్రాథమిక పాఠశాలలో సూపర్‌వైజర్ పి.హేమావతి పాల్గొన్నారు. జమన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన దిశ యాప్ ఆడపిల్లలకు రక్షణ కవచంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సునీల్‌రెడ్డి, తహశీల్దార్ ద్వారకనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ రామచంద్రయ్య పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : పట్టణంలోని జడ్‌పి బాలికల హైస్కూల్, ఎంపిపి మెయిన్ స్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా సూపర్‌వైజర్ పద్మజ పాల్గొన్నారు. ఎంపిపి స్కూల్ హెచ్‌ఎం సుబ్రమణ్యం, బాలికల హైస్కూల్ హెచ్‌ఎం గీత, సూపర్‌వైజర్ భారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు మైమావతి, సరోజ పాల్గొన్నారు.

బాలాయపల్లి : బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే శిక్షార్హులని వెంకటగిరి క్లస్టర్ సిడిపిఒ షంషాద్‌బేగం అన్నారు. మంగళవారం వెంగమాంబపురం బాలాయపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

నాగలాపురంలో... : ఎస్‌ఎస్‌పురం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఉదయచంద్రిక బాలికల హక్కులు, ఆత్మరక్షణ విషయాలపై అవగాహన కల్పించారు. ర్యాలీ నిర్వహించారు. పీసీ ఛైర్మన్ రఘురామయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, భూపాల్, కంచి శ్రీదేవి, రవి, బాబు, కమ్మర శ్రీదేవి పాల్గొన్నారు.

రేణిగుంట : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ చత్ర ప్రకాశ్ రెడ్డి సమక్షంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల అన్నిటిలో అభివద్ధి చెందితేనే దేశం బాగుంటుందన్నారు.

క్యాంపస్‌లో... శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య డి. కష్ణమూర్తి ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్వియు. ఉప కులపతి ఆచార్య కె.రాజా రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్నారని, లింగ సమానత్వ కార్యక్రమాల ద్వారా లింగ చైతన్యం కలిగిన సమాజం ఏర్పడుతుందని తెలియ జేసారు. గౌరవఅతిథి గా విచ్చేసిన ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ఆచార్య బివి. మురళీధర్ ప్రపంచ జనాభాలో మొదటి స్థానానికి చేరుకుంటున్న భారతదేశం లింగ నిష్పత్తిలో వెనుకబడి ఉందని పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. పద్మనాభం, విస్తరణ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య కె. సుధారాణి పాల్గొన్నారు.

తడ : మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో మంగళవారం నిర్వహించారు. జడ్‌పిహెచ్ఎస్ రామాపురం పాఠశాలలో బాలికలను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారావు పాల్గొన్నారు.



ఏకపక్ష నిర్ణయాలతో నిధులు గోల్‌మాల్

కమీషన్లకు కక్కుర్తిపడి మెటీరియల్ కొనుగోలు
పునాదులతో సరిపెట్టుకున్న కట్టడాలు
స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ ఆరోపణ

ప్రజాశక్తి -గూడూరు

హెచ్‌ఎం ఏకపక్ష నిర్ణయాల వల్ల నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, కమీషన్లకు కక్కుర్తిపడి మెటీరియల్ కొనుగోలు చేయడం వల్ల భవనాలు పునాదులకే పరిమితమయ్యాయని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారని, అయితే భవనాల నిర్మాణాలు జాప్యం జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

గూడూరు మండల పరిధిలోని అయ్యవారిపాలెం ఉన్నత పాఠశాలను రెండో దశలో 'నాడు-నేడు' కింద ఎంపిక చేశారు. నిధులు వినియోగించడంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ ఛైర్మన్‌తో కలిసి నిర్ణయాలు తీసుకోవాలి. కోటి రూపాయలు పైగా అంచనాతో



ముందుగా 15శాతం నిధులను 19.4 లక్షల రూపాయలను విడుదల చేశారు. విడుదలైన నిధుల్లో 70 శాతం మెటీరియల్, 30 శాతం లేబర్ ఖర్చులకు వినియోగించాలి. అయితే అందుకు భిన్నంగా ప్రధానోపాధ్యాయులు పాఠశాల కమిటీ ఛైర్మన్ సభ్యులతో చర్చించకుండానే పనులు ప్రారంభించకముందే కమీషన్లకు కక్కుర్తిపడి అధిక మొత్తంలో మెటీరియల్‌ కొనుగోలు చేసి దుర్వినియోగానికి పాల్పడ్డారని ఛైర్మన్ ఖాదర్‌బాషా ఆరోపించారు. డబ్బంతా అయిపోయిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. ఐరన్ మెటీరియల్, ఇసుకను అవసరానికి మించి కొనుగోలు చేశారని, తోలిన ఇసుక మట్టిలో కలిసిపోయిందని, ఐరన్ తుప్పు పట్టిందని, ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యధోరణే కారణమని ఆరోపించారు. ఉన్నతాధికారులు విజిలెన్స్ విచారణ చేపట్టి నిధులను వినియోగంలోకి తీసుకురావాలని, అవినీతిపై నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.



ఉపాధి హామీ పనులు ఆకస్మిక తనిఖీ : పీడీ

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని అమ్మపాలెం పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో భాగంగా వరద కాలువ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో మంగళవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ప్రతిరోజూ ఖచ్చితంగా నాలుగు గంటల సమయం పనిచేస్తే 257 రూపాయలు కూలి గిట్టుబాటు అవుతుందని తెలిపారు. అలాగే కూలీలు పనిలో దిగక ముందే వారికి కూలి గిట్టుబాటు అయ్యే విధంగా కొలతలు ఏర్పాటు చేసి ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.వో కష్ణయ్య, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ మునిరత్నమ్మ పాల్గొన్నారు.

'నా భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు'

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ

మండలంలోని పల్లమాల గ్రామానికి చెందిన రెవెన్యూ సర్వేనెంబర్ 362/4 లో పల్లమాల దళితవాడకు చెందిన మరియమ్మ భూమిని ఆక్రమించుకున్నారని, తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకొంటోంది. ఆమెకు గతంలో రెండు ఎకరాలు భూమి ఉంది. ఆ భూమిలో కొంత భూమి తెలుగు గంగ కాలనీకి పోగా ఆ పోయిన భూమికి బదులుగా ఏటి పోరంబోకును అప్పటి తహశీల్దార్ ఆమెకు చూపించడంతో అప్పటి నుంచే ఆమె ఆ భూమిని సాగు చేస్తోంది. ఈ మధ్యకాలంలో అదే గ్రామానికి చెందిన కన్నుల ధర్మయ్య దౌర్జన్యంగా 20 సెంట్లు ఆక్రమించుకున్నాడని, గత తహశీల్దార్ గణేష్‌కు ఈ విషయాన్ని తెలియపరచిన వెంటనే ధర్మయ్యను పిలిపించి 'నీ సర్వే నంబర్లు ఉన్న భూమిని మాత్రమే నువ్వు చేసుకోవాలి, పక్కన వారి భూమిని చేయకూడదు' అని మందలించాడని పేర్కొంది. అప్పటి నుంచి ఎలాంటి సమస్య లేదని పేర్కొంది. అయితే ఇటీవల ధర్మయ్య మృతిచెందడంతో ఆయన భార్య కందలి కృష్ణమ్మ కుమార్తె దీవెన మళ్లీ మొదటికొచ్చి తనపై దౌర్జన్యం చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని మరియమ్మ వేడుకొంటోంది.

అర్హులకు స్థలాలను పంపిణీ చేస్తాం

బుచ్చినాయుడు కండ్రిగ : తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో గిరిజనులు, నీర్పాకోట, కాంపాళ్యం, కనమనంబేడుకు చెందిన దళితులు నివాసం ఉంటున్నారని, అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య డిమాండ్‌చేశారు. ఈ మేరకు కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. తహశీల్దార్ సమక్షంలో అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని కార్యాలయ సిబ్బంది హామీ ఇచ్చారు.

శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుచానూరు : శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం ఉదయం శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈనెల 28న రథసప్తమి పురస్కరించుకుని ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. అనంతరం ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణంతో పాటు పలు సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఏఈవో ప్రభాకర్‌రెడ్డి, ఆగమసలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ మధు, ఇన్స్పెక్టర్లు , ప్రసాద్ ,దాము, సుభాష్ పాల్గొన్నారు.

దొరవారిసత్రం

టిడిపి మహిళా అధ్యక్షురాలు మృతి

ప్రజాశక్తి -దొరవారిసత్రం



(ఫైల్‌ఫొటో)

దొరవారిసత్రం మండలం తనయాలికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు సంచి రవణమ్మ మంగళవారం కావలి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె హైదరాబాద్‌కు వెళ్లి కారులో తిరిగి వస్తుండగా కావలి సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన ఈమెను ఆసుపత్రికి తరలించగా ఆమె అక్కడకక్కడే మృతి చెందినట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు. ఈమె మృతి పట్ల తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, వేమసాని శ్రీనివాసులు నాయుడు పలువురు తమ సంతాపం ప్రకటించారు. దీంతో తనియాలి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి గతంలో ఈమె సర్పంచిగా ఎంతగానో కృషి చేశారు. ఈమె అంత్యక్రియలు తన స్వగ్రామమైన తనియాలిలో బుధవారం జరుగుతాయని కుమారుడు విజయ్ తెలియజేశారు.

సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -బాలాయపల్లి

మండలంలోని కాట్రగుంట, నిడిగల్లు సచివాలయాలను ఎంపీడిఓ డిజె.వినీల్ కుమార్ ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు అన్ని సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతో వార్డు సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టిందన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాల న్నారు. జాబ్‌చార్టు ఆధారంగా చేసిన పనిని వెంటనే డైరీలో పొందుపరచాలన్నారు. బయట విధులు నిర్వర్తించుటకు వెళ్లినప్పుడు మూమెంట్ రిజిష్టర్‌లో పూర్తి వివరాలు రాయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వచ్చిన ఫిర్యాదు లను, అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే నమోదు చేయాలన్నారు. నిడిగల్లు గ్రామం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని ఎంపిడిఓ డి జె. వినీల్ కుమార్ తనిఖీ చేశారు. ఇక కాట్రగుం ట గ్రామ పంచాయతీ లోని ప్రాథమిక పాఠశాల ను ఎంపీడీవో సందర్శించి పాఠశాల పిల్లల హాజరు వివరాలను, మధ్యాహ్న భోజన పథకము వివరాల ను పరిశీలించారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది, ఆధార్ నమోదు కేంద్ర సిబ్బంది ఉన్నారు.

పాము కాటుపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - క్యాంపస్

ప్రజలు, విద్యార్థులకు వివిధ రకాల పాముల కాట్లపై అవగాహన అవసరమని కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులం నందలి అమత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ వైద్యులు డాక్టర్ జైదీప్ సి.మీనన్ పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జంతు శాస్త్ర విభాగం నందు విశ్రాంత అధ్యాపకులు ఆచార్య మచ్చా భాస్కర్ పర్యవేక్షణలో నేషన్ వైడ్ స్టడీ టు ఎస్టిమేట్ ది ఐన్సిడెన్స్, మోర్టాలిటీ, మార్బిడిటి అండ్ ఎకనామిక్ బర్డన్ డ్యూ టు స్నేక్ బైట్స్ ఇన్ ఇండియా అనే అంశంపై జరుగుతున్న ఐసిఎంఆర్ ప్రాజెక్ట్‌లో భాగంగా మంగళవారం నేషనల్ స్టడీ ఆన్ స్నేక్ బైట్స్ పై విద్యార్థులకు సెమినార్ హాలులో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జైదీప్ మీనన్ మాట్లాడుతూ పాములు విషస్వభావం కలిగినవని, విద్యార్థులు, ప్రజలు వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాములోని వివిధ రకాలను కూలంకుషంగా వివరించారు. వివిధ రకాల పాముల కాట్లను ఎలా గుర్తించాలో కూడా తెలిపారు. పాముల లక్షణాలు, అవి నివసించే ప్రాంతాలు, విషస్వభావం గురించి తెలిపారు. పాముకాటుకు గురికాకుండా ప్రజలు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. పాముకాటుకు గురైన వ్యక్తులు తీసుకోవలసిన జాగ్రత్తలను, తక్షణం అందించాల్సిన ప్రథమ చికిత్సల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎస్. కిషోర్, ఐసిఎంఆర్ ప్రాజెక్ట్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య ఎం. భాస్కర్, అధ్యాపకులు డాక్టర్ ఎం. రాజశేఖర్, తితిదే ఉద్యోగి భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేపు బహుజనుల చైతన్య రథయాత్ర

గూడూరు : ఆలిండియా ఎస్సి,ఎస్టీ బీసీ మైనార్టీస్ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో జరగనున్న బహుజనుల చైతన్య రథయాత్రను విజయవంతం చేయాలని ఆ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర పిలుపునిచ్చారు. ఈనెల 26న గణతంత్ర దినోత్సవం రోజున టవర్‌క్లాక్ సెంటర్ నుంచి యాత్ర ప్రారంభమవుతుందన్నారు. పూలే, అంబేద్కర్ వంటి బహుజనుల మహానాయకుల గురించిన సీడీలను ఆవిష్కరిస్తామని తెలిపారు. జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ 27న ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పొట్టేళ్ల పెంచలయ్య యాదవ్ ఆధ్వర్యంలో సైదాపురం మండలం తురుమెర్ల గ్రామం బీసీ కాలనీలో జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు.

ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరి

గూడూరు : రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి గూడూరు ఆర్టీవో రవీంద్రనాథ్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా గూడూరు స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద నుండి జాతీయ రహదారి వరగలి క్రాస్ రోడ్ వరకు పోలీస్, రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐలు హజరత్ బాబు, దశరథ రామారావు, వెంకటేశ్వరరావు , ఎంవిఐలు జకీర్ సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

రేణిగుంట :రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని ఎఎస్‌పి కులశేఖర్ అన్నారు. చెక్‌పోస్టు సర్కిల్లోని కెఆర్ భవన్‌లో డిఎస్‌పి రామచంద్ర, అర్బన్ సిఐ సుబ్బారెడ్డి సమక్షంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. లారీ డ్రైవర్లు, కారు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఏర్పేడు సిఐ సుధాకర్, లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ గణపతి, టాక్సీ యూనియన్ నాయకులు షఫీ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి : ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు వాడి ప్రాణాలు కాపాడుకోవాలని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రవాణా శాఖ, పోలీస్ శాఖ భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై ర్యాలీని ప్రారంభిచారు. రోడ్డు ప్రమాదాల నివారణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, డీఎస్పీ విశ్వనాధ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు, సీఐ లు అజయ్ కుమార్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

అక్కాచెల్లెళ్ల, అవ్వాతాతల ఆశాజ్యోతి జగనన్న : కిలివేటి





ప్రజాశక్తి -పెళ్లకూరు

పెళ్లకూరు మండలంలోని పెళ్లకూరు సచివాలయ పరిధిలో గడప గడపకూ కార్యక్రమం జరిగింది. మంగళవారం రెండవ రోజు కొత్తూరు గ్రామంలో నవరత్నాల పేర్లతో అలంకరించిన ముగ్గులతో ,హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. కలవకూరు , అనకవోలు గ్రామాలలో సచివాలయం మండల కన్వీనర్ రఘునాయుడు, ఎంపీపీ పోలంరెడ్డి. శేఖర్ రెడ్డి, జెడ్పిటిసి నన్నెం ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్‌డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ,సూళ్లూరుపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కాచెల్లెళ్ల, అవ్వాతాతల ఆశాజ్యోతి జగనన్నని కీర్తించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్ర నాయుడు, మధు నాయుడు, కుమారి వీర కుమార్, మోహన్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

కోట : రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా కోట మండలం చెందోడు సచివాలయం పరిధిలో మంగళవారం వైస్సార్సీపీ విద్యార్థి విభాగం యువజన అధ్యక్షుడు, చెందోడు పంచాయతీ వైసీపీ యువ నాయకులు చిల్లకూరు. సాయిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రజలు పొందిన లబ్ధిని వారికి వివరించారు. మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు యర్రటపల్లి మధు సూదన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు షేక్.మొబీన్ భాషా, నర్రమాల రమణయ్య పాల్గొన్నారు.

గంజాయి రవాణాపై పోలీసుల దాడులు

వరదయ్యపాలెం : గంజాయి రవాణాలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలుకు బానిసై విలువైన జీవితాన్ని ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవద్దని సిఐ శివకుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు వరదయ్యపాలెం మండలం సంతవేలూరు మార్గంలో రహస్య సమాచారం మేరకు మంగళవారం సీఐ శివకుమార్ రెడ్డి ఎస్సై నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో శ్రీకాళహస్తిలోని ఓ సన్యాసికి గంజాయి సరఫరా చేసేందుకు ఆటోలో వెళు తున్న పాత గంజాయి కేసులో నిందితుడిగా పరారీలో ఉన్న నాయుడుపేటకు చెందిన చిరంజీవిని అదుపులోకి తీసుకుని అతని నుంచి ఒకటిన్నర కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు చిరంజీవిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు సీఐ తెలిపారు.

టిటిడి ఉద్యోగుల క్రీడా పోటీలకు విస్తృతఏర్పాట్లు



ప్రజాశక్తి -తిరుపతి సిటీ

టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జెఈవో సదా భార్గవి అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని ఎస్వి హై స్కూల్ మైదానాన్ని మంగళవారం జెఈవో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు ఫిబ్రవరి 2న ప్రారంభమై 18వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా షెల్టర్లు, కుర్చీలు, త్రాగునీరు, అల్పాహారము, భోజనము, మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వార్షిక క్రీడా పోటీలు నిర్వహించే ఎస్వీ హై స్కూల్ మైదానాన్ని జెఈవో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో స్నేహలత, ఎస్ఇ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, డీఈవో భాస్కర్ రెడ్డి, ఎస్వి సంగీత నత్య కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీ కళ్యాణ వెంకన్నకు రెండు బంగారు పతకాలు బహుకరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి రెండు బంగారు పతకాలు తిరుపతికి చెందిన భక్తుడు మంగళవారం బహుకరించారు. శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు 7.80 లక్షల విలువ గల ఆభరణాలను ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మికి దాత అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, అర్చకులు బాలాజీ రంగాచార్యులు పాల్గొన్నారు.



దేశభక్తుల వీర గాథలు ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

పుత్తూరు టౌన్ : స్వాతంత్ర్య సమర యోధులను స్మరణకు తెస్తూ శ్రీ సరస్వతీ మాత సాంఘిక సేవా సమాజం వారు దేశ భక్తుల వీర గాథల ప్రత్యేక సంచికను పాఠశాలలకు పంపిణీ చేయడం శుభ పరిణామం అని మండల విద్యాధికారి తిరుమల రాజు తెలిపారు. 75 వసంతాల ఆజాదికా అమత మహోత్సవ శుభ సందర్భం గా శ్రీ సరస్వతీ మాత సాంఘిక సేవా సమాజం వారి సౌజన్యంతో ప్రత్యేక సంచికను పాఠశాలలకు పంపిణీ కార్యక్రమానికి తిరుమల రాజు అధ్యక్షత వహించారు. పుత్తూరు, నారాయణవనం, నగరి మండల పాఠశాలలకు 300 సంచికలను కె యస్ వినోద్ బాబు సరస్వతీ మాత సాంఘిక సేవా సమాజం పక్షాన అందజేసారు. ఈ ఆవిష్కరణ సభకు సమాజం సభ్యులు మాడా ప్రసాద్, రవిశంకర్, బాలసుబ్రమణ్యం, రామ్మోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.



మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - క్యాంపస్

ఈ నెల 12 నుంచి 16 వరకు జరిగిన కర్ణాటక రాష్ట్రం హుబ్లీ-ధార్వాడ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు నిర్వహించిన జాతీయ యువజన ఉత్సవాలు-2023 శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ తరుపున ప్రోగ్రాం ఆఫీసర్ పి.మాధవి, విద్యార్థి వాలంటీర్లు ఐ.వి.యస్.శ్రావ్య, జి.భవాని, నెహ్రూ యువకేంద్రం చిత్తూరు జిల్లా తరుపున 12 మంది విద్యార్థి వాలంటీర్లు అక్కడ జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు ,యూత్ సమ్మిట్ నందు పాల్గొన్నారు. వీరిని రిజిస్ట్రార్ రజని, కోఆర్డినేటర్ కాత్యాయని అభినందించారు.

మాజీమంత్రి రవీంద్ర వర్ధంతి వేడుకలు

పుత్తూరు టౌన్ : మాజీ మంత్రివర్యులు పరిటాల రవీంద్ర వర్ధంతి నియోజకవర్గ టిడిపి నాయకులు పోతుగుంట విజయ్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. రవీంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్‌తో కలిసి పార్టీ నిర్మాణానికి విశేషంగా కృషి చేశారన్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం కార్యదర్శి రవినాయుడు, కెవిఎస్‌కె స్టేట్ డైరెక్టర్ సుమన్‌నాయుడు, ప్రకాష్, హెచ్.సుబ్రమణ్యం, బాబురెడ్డి టైల్స్ సుధ, చంద్రయాదవ్ పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి : టిటిడి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో జనవరి 26వ తేదీ గురువారం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరిపాలన భవనం వెనక వైపున గల పరేడ్ మైదానంలో టిటిడి కార్యనిర్వహణాధికారి ఏవి ధర్మారెడ్డి ఉదయం 8.30 గంటలకు జాతీయ జెండాను ఎగురవేస్తారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు. ఈ సందర్భంగా టిటిడి భద్రతా విభాగంలోని బెటాలియన్ల పరేడ్, విద్యాసంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడిలోని ఉన్నతాధికారులు, విభాగాధిపతులు, ఉద్యోగులు పాల్గొంటారు.

శ్రీ కళావేదిక అంతర్జాతీయ గౌరవాధ్యక్షులుగా ఇంద్ర కుమార్ రాజు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

యువతను సాహిత్యం వైపుగా పయనించేలా శ్రీ శ్రీ కళావేదిక తగిన ప్రోత్సాహం అందిస్తోందని శ్రీ శ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదికని, ఈ కళావేదికకు అంతర్జాతీయ గౌరవాధ్యక్షులుగా ప్రముఖ ఎన్ఆర్ఐ చేజెర్ల ఇంద్రకుమార్ రాజును (కింగ్ ఇంద్ర) నియమితులయ్యారన్నారు. ఈ మేరకు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నిర్ణయించారన్నారు. తిరుపతి నగరానికి చెందిన కింగ్ ఇంద్ర ప్రపంచవ్యాప్తంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూనే తన తల్లి పేరుపై చేజెర్ల ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్ట్ నెలకొల్పి విశేష సేవలందిస్తున్నారు. దీంతోపాటుగా దేశ విదేశాల్లో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ భారతీయ కళలు సంస్కతి సాంప్రదాయాలకు జీవం పోస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అరవ జయపాల్ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

ప్రత్యేక ఆకర్షణగా తల్లీకొడుకుల సంగీత కచేరి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి వినాయక నగర్ క్రీడా మైదానం వేదికగా భారతీయ విద్యా భవన్ తిరుపతి కేంద్ర సంచాలకులు డాక్టర్ నడింపల్లి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న 15వ పుస్తక ప్రదర్శనలో మంగళవారం రాష్ట్రీయ సంస్కత విశ్వవిద్యాలయ విద్యార్థి శతావధాని ఉప్పలధడియం భరత్ శర్మ మదంగంపై, తన తల్లి భారతీయ విద్యాభవన్ సంగీత ఉపాధ్యాయురాలు జి.శైలజ వీణ ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు త్యాగరాజ కతులు శ్రోతలకు ఆకట్టుకున్నాయి. ప్రణమామ్యహం గౌరీసుతం, కనుగొంటిని శ్రీరాముని నేడు, హంసధ్వని వర్ణం, శరణుశరణు సురేంద్ర సన్నుత, తిరొ తిరొ జవరాల, వేంకటాచలనిలయం మొదలైన కీర్తనలను శైలజ వీణపై పలికించగా, శతావధాని భరత్ శర్మ మదంగవాయిద్య సహకారాన్ని అందించారు. సాహిత్యంతో పాటు సంగీతంలో తన ప్రతిభను చాటుకొని, తనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. భరత్ శర్మ భారతీయ విద్యాభవన్ పూర్వ విద్యార్థి కావడం విశేషమన్నారు.

శాలివాహన కమిటీ కన్వీనర్‌గా పోతులయ్య

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్ర ప్రభుత్వం తీరుతో పోలీసులు ఆత్మ పరిశీలనలో పడ్డారని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సాధికారక శాలివాహన కమిటీని నరసింహ యాదవ్ ప్రకటించారు. కమిటీ కన్వీనర్ గా మదానపు పోతులయ్య, సభ్యులుగా జయశంకర్, మునికష్ణయ్య, సుబ్రహ్మణ్యం, రమణయ్య, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు తదితరులను నియమించామన్నారు. రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి నిధులు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉందన్నారు. బీసీలు పూర్తిస్థాయిలో అభివద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం మహా పాదయాత్రకు బీసీలు అంతా ఐక్యంగా ఉండి వెన్నంటే నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంభూరు సింధుజ, మనోహరాచారి, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రోల్‌బాల్ ఛాంపియన్‌గా శ్రీ సాయి జ్యోతి విద్యార్థి

పుత్తూరు టౌన్ : బాలుర అండర్ 17 రోల్ బాల్ టోర్నమెంట్లో పుత్తూరు శ్రీ సాయి జ్యోతి జూనియర్ కళాశాలలో ఎంపీసీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి గజేంద్ర ఛాంపియన్ గా గెలుపొందాడు. మంగళవారము కరస్పాండెంట్ రమేష్, డైరెక్టర్ హరినాథ్ రెడ్డి, అధ్యాపకులు బాబురావు హర్షం వ్యక్తం చేశారు.



'రాస్' సంఘాలకు ఆడిట్‌పై అవగాహన

ప్రజాశక్తి - రేణిగుంట

'రాస్' పొదుపు సంఘాలకు రాష్ట్రీయ సేవా సమితి పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు ఆదేశానుసారం ఆడిట్‌పై అవగాహన కల్పించారు. గత నెలలో ఇందిరానగర్ క్లస్టర్‌లో ఉన్న 36 సంఘాలను, 688 మంది సభ్యులకు సంబంధించి అన్ని పుస్తకాలను పొదుపు నుంచి, ఆఫీసు నుంచి ఇచ్చిన అప్పులు గురించి వడ్డీలు, మూలనిధిలో భాగం, బ్యాంకు లావాదేవీలపై ఆడిట్ చేయించి అంతర్గత ఆడిట్ విభాగ అధిపతి బాలాజీరెడ్డి అవగాహన కల్పించారు. ప్రాజెక్టు ఆఫీసర్ జి.వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి సంఘాన్నీ, పారదర్శకంగా అందరి సమక్షంలో ఆడిట్ చేసి సంఘాల లెక్కలన్నీ సరిచూసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటకుమార్, బాలాజీ, ఇందుమతి, నాగమణి, జ్యోతి, గౌతమి, స్వాతి, శంకరయ్య పాల్గొన్నారు.